రాగం :
తాళం :

రచన : డా॥ ఆచార్య తిరుమల
సంగీతం : కె. రామాచారి
గానం :

# 54. కొమ్మల్లో కోయిల పాట

ప॥ కొమ్మల్లో కోయిల పాట - గుండెలో వెన్నల తోట

నేను పాడితే - నీతో నేను పలికితే ॥కొమ్మల్లో॥

చ॥1 సెలయేటి గల గలలు - చిరుగాలి సవ్వడులు

చుక్కల్లో మిలమిలలు - నా దారుల్లో కిల కిలలు

నేను నవ్వితే - నీతో నేను నవ్వితే ॥కొమ్మల్లో॥

చ॥2 ఎలదేటి ఝుంకారం - సిరిమల్లి సింగారం

చూపుల్లో మమకారం - నా పిలుపుల్లో బంగారం

నేను సాగితే - నీతో నేను సాగితే ॥కొమ్మల్లో॥